# పట్టుదల గెలిచింది..నీట్‌లో మెరిసింది!



**పెనుమంట్ర, సెప్టెంబర్-07, (ప్రభాతవార్త)** మండలంలోని వెలగలేరు గ్రామానికి చెందిన సిర్రా అనూరాధ ఆర్థిక ఇబ్బందులను అధిగమించి పట్టుదలతో చదివిన ఆమె నీట్‌లో ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీటు సాధించింది. రాజమండ్రిలోని జీఎస్ఎల్ మెడికల్ కాలేజీలో వైద్య విద్య అభ్యసించే అవకాశం దక్కించుకుంది. అనూరాధ తల్లిదండ్రులు సిర్రా నాగేశ్వరరావు, జ్యోతి సాధారణ టైలర్ వృత్తిపై ఆధారపడి కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ కుమార్తె చదువుకు ఎలాంటి లోటు రాకుండా ప్రోత్సహించారు. ఆమె అక్క సిర్రా శాంతిస్వరూప ప్రస్తుతం బీఎస్సీ డిగ్రీ చదువుతోంది. తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకున్న అనూరాధ చిన్ననాటి నుంచే వైద్యురాలు కావాలనే లక్ష్యంతో కష్టపడి చదివింది. నీట్‌లో ఉత్తీర్ణత సాధించడంతో పాటు మంచి ర్యాంకు సాధించి ప్రతిష్ఠాత్మక వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సంపాదించింది. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన అనూరాధ సాధించిన విజయం గ్రామంలో ఆనందాన్ని నింపింది. పట్టుదల, కృషి ఉంటే ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని అనూరాధ నిరూపించిందని గ్రామస్థులు అభినందించారు. భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి పేదలకు సేవలందించాలని ఆకాంక్షించారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ప్రజా సమస్యల పరిష్కారానికి పిజిఆర్ఎస్ కార్యక్రమం చక్కటి వేదిక

## అర్జీలు సత్వరమే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త** సోమవారం జిల్లా కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జరిగిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సమావేశానికి వచ్చిన వికలాంగులు,వృద్ధులు వద్దకు స్వయంగా ఆమె వెళ్లి వారి వద్ద నుండి ఫిర్యాదులు తీసుకున్నారు. ఎక్కడ నుండి వచ్చారు మీ సమస్య ఏమిటి అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పి జి ఆర్ ఎస్ సమావేశానికి వచ్చిన ఫిర్యాదుదారులకు తులసి కన్వెన్షన్ వీరవాసరం తులసి రాంబాబు ఆధ్వర్యంలో ప్రతివారం నిర్వహిస్తున్న ఉచిత భోజన సదుపాయాలను ఆమె పరిశీలించారు. ఫిర్యాదు దారులతో మాట్లాడి భోజన సదుపాయాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫిర్యాదులు ఆన్ లైన్ చేస్తున్న విధానాన్ని స్వయంగా ఆమె పరిశీలించారు. ఆన్లైన్ విధానం లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఫిర్యాదుల సంబంధిత శాఖల లాగిన్ లోకి పంపే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ, డిఆర్ఓ పి. గ్లోరియా, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ పి .ప్రభాకర్, పి జి ఆర్ ఎస్ జిల్లా ప్రత్యేక అధికారి వై. దోసి రెడ్డి, డ్వామా పి డి డా. కె సి హెచ్ అప్పారావు, జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 214 పి జి ఆర్ ఎస్,



పిటీషన్లు 83 రెవెన్యూ క్లినిక్ లు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ ట్రిబునల్ మెంబర్ మేళం దుర్గాప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా విజేతలకు జిల్లా కలెక్టర్ అభినందన




**భీమవరం టౌన్, సెప్టెంబర్ 7 : ప్రభాతవార్త** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆగస్టు 24 నుంచి 27వ తేదీ వరకు తిరుపతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అమరావతి ఛాంపియన్‌షిప్ క్రీడా పోటీల్లో పశ్చిమగోదావరి జిల్లా నుంచి పాల్గొని పలు పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్. సమావేశ మందిరంలో అభినందించారు. విజేతల మెడలో పతకాలు వేసి, వారి ప్రతిభను ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూ రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులు పశ్చిమగోదావరి జిల్లాకు గర్వకారణమని అన్నారు. యోగా అండర్--23 విభాగంలో ఐ. అర్మిత భవాని చౌదరి వెండి పతకం సాధించారని తెలిపారు. ఆర్చరీ అండర్--17 విభాగంలో కె. హేమశ్రీ బంగారు పతకం సాధించగా, జట్టు విభాగంలో కనిష్క, శ్రద్ధ లు కూడా బంగారు పతకాలు సాధించారని వివరించారు.షటిల్ బ్యాడ్మింటన్ అండర్--17 విభాగంలో ఎస్. హేమంత్ శ్రీ సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించారని, సి.హెచ్. విజయ చరణ్ సింగిల్స్ విభాగంలో బంగారు పతకం సాధించారని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాక్సింగ్ అండర్--17 విభాగంలో బి. నదియా 70--75 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించగా, కె. శరణ్య 44--46 కేజీల విభాగంలో వెండి పతకం సాధించారని వివరించారు.క్రీడాకారులు సాధించిన విజయాలు ఇతర విద్యార్థులు, యువతకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ అన్నారు.రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పశ్చిమగోదావరి జిల్లాకు మరింత గుర్తింపు తీసుకురావడానికి క్రీడాకారులు కృషి చేయాలని ఆమె అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పశ్చిమగోదావరి జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో విజయం సాధించేందుకు ప్రతిభతో పాటు నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదల ఎంతో అవసరమని అన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులు తమ విజయాలను స్ఫూర్తిగా తీసుకుని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల శాఖ అధికారి ఎన్. మోహన్ దాస్ తో పాటు, పీఈటీలు, పీడీలు, కోచ్‌లు, మేనేజర్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మిని కూడా కన్ను మూసింది

## గోదావరిలో దూకిన నలుగురిలో..



**ఎలమంచిలి,చించినాడ ప్రభాతవార్త** ఆర్థిక కారణాలు వల్ల గోదావరిలో దూకి బలవన్ మరణానికి నిర్ణయించుకున్న తణుకు చెందిన నంబూరు శ్రీనివాస్ కుటుంబం ఇక ఎవరూ మిగలలేదు. గోదావరిలో దూకిన వెంటనే శ్రీనివాస్ భార్య పద్మిని నీ మత్స్యకారుల రక్షించారు. ఆమె గత నాలుగు రోజుల నుండి ఏలూరులో చికిత్స పొందుతోంది. అయితే సోమవారం ఆమె కూడా ఆరోగ్యం విషమించి కన్నుమూసినట్లు తెలిపారు.

# మంత్రి నిమ్మలను సత్కరించిన ప్రభుత్వ ఉద్యోగులు




**పాలకొల్లు సెప్టెంబర్ 7 ప్రభాతవార్త** శాసనసభ్యులు రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉద్యోగాల సమస్యల పట్ల సానుకూల నిర్ణయాలు తీసుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువేయడంలో కీలకంగా పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయం చేసినందుకు ప్రత్యేకంగా ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు ని కలిసి ఉద్యోగుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ భూపతిరాజు రవీంద్ర రాజు. ఈ సందర్భంగా దృష్టికి సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేష్ దృష్టికి సిపిఎస్ ఉద్యోగుల సమస్యలు, రెవెన్యూలో శాఖలో అతి తక్కువ జీతంతో పని చేస్తున్న విఆర్ఎల సమస్యలు, ఇతర సమస్యలు పరిష్కారానికి మీ సహకారం కావాలని మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మిగిలిన సమస్యలు కూడా తొందరగా పరిష్కారం చేయడానికి మీ వంతు కృషి చేయాలని కోరిన ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ భూపతిరాజు రవీంద్ర రాజు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు సునీల్, వీఆర్వోలు నాగరాజు, జార్జి మరియు పశ్చిమగోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వై మోహన్ రావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పులఖండం వాసు, పాలకొల్లు తాలూకా ప్రెసిడెంట్ వి వి బి సునీల్, నర్సాపురం తాలూకా అసోసియేట్ ప్రెసిడెంట్ పులిపాక రవిప్రసాద్, పాలకొల్లు తాలూకా జార్జ్, డి నాగరాజు మొదలైనవారు పాల్గొన్నారు.

# తణుకు లో రెండేళ్ల నమ్మకం కార్యక్రమం నూరు శాతం పూర్తిచేసినందుకు ఎమ్మెల్యేకు సిఎం అభినందన



**తణుకు, సెప్టెంబర్ 7( ప్రభాత వార్త )**టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ , మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పొలిట్‌బ్యూరో సభ్యులు, జోనల్ ఇంఛార్జ్‌లతో పాటు తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రజా పాలన, కేడర్‌తో సమన్వయం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకులకు పలు సూచనలు చేశారు.తణుకు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేసినందుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. అలాగే నియోజకవర్గంలో అన్ని కమిటీలను పూర్తి చేయాలని సూచిస్తూ తణుకు నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి అందించిన నాయకత్వ స్ఫూర్తితో ప్రజల్లో నిరంతరం ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, పార్టీ కేడర్‌తో సమన్వయంతో ముందుకు సాగుతామని ఎమ్మెల్యే తెలిపారు.మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ పనితీరును మరింత మెరుగుపరుచుకుంటూ, ప్రజలతో అనుబంధాన్ని పెంచుకోవాలని, ప్రజల్లో ఉంటేనే బలం.. ప్రజల కోసం పనిచేస్తేనే నాయకత్వానికి విలువ ఉంటుందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు.

## 1500 మంది పోలవరం నిర్వాసితుల

# గృహ ప్రవేశానికి చర్యలు





**ఏలూరు, సెప్టెంబర్, 7 : ప్రభాతవార్త** ఈనెలాఖరు నాటికి 1500 మంది పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులను పునరావాస కాలనీలలో గృహ ప్రవేశాలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. పోలవరం ప్రాజెక్ట్ పునరావాసం, కాలనీల నిర్మాణాలకు సంబంధించి భూసేకరణ, కాలనీల నిర్మాణ పనులపై స్థానిక కలెక్టరేట్ లో గౌతమీ సమావేశపు హాలులో సోమవారం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్ట్ మొదటి దశ నిర్వాసితులకు పునరావాస కార్యక్రమాల పూర్తిపై ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నారని, ముఖ్యమంత్రి ఆదేశాల ననుసరించి పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల కాలనీల నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి డిసెంబర్ లోగా పూర్తిచేసి, నిర్వాసితులందరినీ కాలనీలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్వాసితులను కాలనీలకు తరలించేందుకు సెప్టెంబర్ నెల నుండి డిసెంబర్ వరకు నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకుని, డిసెంబర్ లోగా పోలవరం ప్రాజెక్ట్ మొదటి దశ నిర్వాసితులందరినీ కాలనీలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలవరం జిల్లా చింతూరు కు చెందిన పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఏలూరు జిల్లాలో పునరావాస ఇళ్లను మంజూరు చేశారని, ఈనెల 9 లేదా 10 తేదీలలో పునరావాస కాలనీలకు వారిని తీసుకువచ్చి వారికి మంజూరు చేసిన పునరావాస ఇళ్లను వారికి చూపించి, వారు సంతృప్తి చెందిన అనంతరం ఇళ్లకు విద్యుత్, త్రాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు పూర్తిగా ఏర్పాటుచేసి, ఈ నెలాఖరులోగా గృహప్రవేశాలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాలనీ పరిసరాలను శుభ్రంచేసి సిద్ధంగా ఉంచాలన్నారు. కాలనీలలో ఇళ్ల నిర్మాణ పనులతో పాటు కాలనీలలో రోడ్లు, డ్రైనేజి, అంగన్వాడీ, పాఠశాలలు, త్రాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను నిర్వాసితులను కాలనీలకు తరలించే ముందుగానే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్వాసితులకు ఇళ్ల నిర్మాణం, భూమికి భూమి పరిహారం అంశాలలో పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులను వెంటనే పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ, పంచాయతీ రాజ్, రహదారులు, భవనాల శాఖ ఎస్ఈ లు జెడ్. రమేష్, విజయరత్నం, గృహ నిర్మాణ శాఖ పిడి సత్యనారాయణ, భూసేకరణ విభాగం అధికారులు, తహసీల్దార్లు, ప్రభృతులు పాల్గొన్నారు.

# రహదారుల పక్కన చెత్త కుప్పలు కనిపిస్తే సహించేది లేదు

**డంపింగ్ యార్డులకు అనువైన స్థలాలను గుర్తించాలి**

**చెత్తను రీసైక్లింగ్ చేసి సంపదగా మార్చాలి**

**డీపీఓ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలకు ఆదేశాలు**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త** జిల్లాలోని ప్రధాన రహదారులు, గ్రామీణ, పట్టణ పరిధిలో రహదారులు పక్కన చెత్త కుప్పలు కనిపించకుండా పటిష్టమైన పారిశుధ్య చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, డి పి ఓ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లను ఆదేశించారు. జిల్లాలో పారిశుధ్య నిర్వహణ, ఘన వ్యర్థాల సేకరణ, రీసైక్లింగ్, డంపింగ్ యార్డుల ఏర్పాటు తదితర అంశాలపై సోమవారం కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జరుగుతున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత శాఖ అధికారులను పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, జిల్లా లో రహదారుల పక్కన చెత్త కుప్పలు కనిపించడం ఏమాత్రం సహించేది లేదని హెచ్చరించారు. పట్టణాలు, గ్రామాల్లో ప్రతిరోజూ ఇంటింటి నుంచి చెత్తను సక్రమంగా సేకరించాలని, రహదారులు, కాలువలు, ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. సేకరించిన చెత్తను కేవలం డంపింగ్ చేయకుండా తడి, పొడి చెత్తను వేరు చేసి, సాధ్యమైనంత మేర రీసైక్లింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు వ్యర్థాల నుంచి ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి మున్సిపాలిటీ, మండల పరిధిలో అవసరమైన మేరకు డంపింగ్ యార్డులు, నిర్వహణకు అనువైన స్థలాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. పరిశీలించాలని, మున్సి ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ, డిఆర్ఓ పి గ్లోరియా, కలెక్టరేట్ కె ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ పి. ప్రభాకర్, భీమవరం మునిసిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, డి పి ఓ కె.అనురాధ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా శాశ్వత పరిష్కారం చూపండి : జిల్లా ఎస్పీ




**భీమవరం టౌన్, సెప్టెంబర్ 7 : ప్రభాతవార్త** పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన స్వయంగా అర్జీలను స్వీకరించి బాధితులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి, నిర్ణీత గడువులోగా చట్టపరమైన శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించా రు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో పోలీసు కార్యాల యాలను ఆశ్రయిస్తారని, అటువంటి బాధితులకు పోలీసు శాఖ వెన్నుముకగా నిలిచి భరోసా కల్పించా లన్నారు. మొదటి విడతలోనే లోతైన దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం చేకూరేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) డి. విశ్వనాథ్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా స్వీకరించిన

# అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి.

## జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...




**ఏలూరు, సెప్టెంబరు 07: ప్రభాతవార్త** జిల్లా కలెక్టరేటు గోదావరీ సమావేశ మందిరంలో సోమవారం ప్రజా ఫిర్యాదులు పరిష్కార వ్యవస్థ ( మీ కోసం) కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి, ఇన్చార్జి డిఆర్వో, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎల్.దేవకీదేవి, నూజివీడు సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, ఆర్డీవో లు కె.లక్ష్మీప్రసన్న, యం.వి. రమణ లు ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పిజిఆర్ఎస్ (మీ కోసం), రెవిన్యూ క్లినిక్ లు నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి, మార్గదర్శకాలను తప్పక పాటించాలన్నారు. ప్రతి అర్జీని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్ళి వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్మెంటు ఇవ్వాలని, పరిష్కారంలో నిర్లక్ష్యం అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒకసారి వచ్చిన ఫిర్యాదు మరలా రాకుండా అధికారులు అత్యంత బాధ్యతతో చక్కని పరిష్కారం చూపాలని అన్నారు.

**ఈ రోజు స్వీకరించిన అర్జీలలో కొన్ని.**

పెదవేగి మండలం దొండపాడు గ్రామానికి చెందిన రావూరి సత్యనారాయణ నా భూమి, దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి భూములు కలిసి ఉండుటవలన ఇబ్బందులు ఉన్నాయని పరిష్కారం చూపాలని కోరారు, చింతలపూడి మండలం యర్రగుంటపల్లికి చెందిన పొట్టి నాగరాధారాణి నాకు ఉన్న 30 సెంట్లు భూమి సర్వేచేసి, హద్దులు నిర్ణయించాలని కోరారు, చింతలపూడి మండలం వైయస్సార్ కాలనీ నిరుపేద కుటుంబం పథకంలో భాగంగా ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకున్నాము కాని బిల్లులు జమ కావడం లేదని పరిష్కారం చూపాలని కోరారు, కలిదిండి మండలం చినతాడినాడ గ్రామానికి చెందిన సొర్రా యువరాజు మా ఇండ్ల నుండి మురుగునీరు పోయే తూములను పూడ్చి వేసారని, పక్కా డ్రైనేజీ నిర్మించాలని కోరారు, కైకలూరు మండలం వరాహపట్నం గ్రామానికి చెందిన పళ్ళెం సర్వయ్య పట్టాదారు పాసుపుస్తకం ప్రకారం భూమితగ్గిందని, సర్వేచేసి నా భూమిని కరెక్టుగా అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయం వద్ద చండీ యాగం



అత్తిలి, సెప్టెంబర్ 7( ప్రభాత వార్త ) అత్తిలి లో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ ఆలయం వద్ద చండీ హోమము, కుంబాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ సిద్ధాంతి కామేశ్వర శాస్త్రి దంపతులను సత్కరించారు.

**నేడు ఊరేగింపు ఉత్సవం**

ముత్యాలమ్మ అమ్మవారి ఊరేగింపు ఉత్సవం మంగళవారం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అక్టోబర్ 1 నుంచి కొత్త పెన్షన్లు

### ఈ నెల 16లోపు దరఖాస్తులు సమర్పించాలి

పోడూరు, సెప్టెంబర్ 07,ప్రభాత వార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్టోబర్ 1వ తేదీ నుంచి కొత్త పెన్షన్లు మంజూరు చేయడానికి నిర్ణయించినట్లు సోమవారం పోడూరు తహసీల్దార్ సయ్యద్ మోలానా ఫాజిల్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 16వ తేదీలోపు తమ దరఖాస్తులను సమర్పించాలని ఆయన కోరారు.ఆధార్ కార్డు, రేషన్ కార్డు మరియు ఇతర అవసరమైన పత్రాలను దరఖాస్తుకు జత చేయాలని సూచించారు.దరఖాస్తులను స్వర్ణ గ్రామ/వార్డు సచివాలయంలో సమర్పించవచ్చని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కోరారు.గడువు ముగిసేలోపు దరఖాస్తులు సమర్పించి పెన్షన్ మంజూరుకు సంబంధించిన ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు.

## మరమ్మతులు లేక గడ్డి బీడులుగా మారిన పంట కాలువ



భీమవరం రూరల్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త): పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం బేతపూడి గ్రామంలో పంట కాలువలు మరమ్మతులకు నోచుకోక అధ్వానంగా మారాయి. కాలువల్లో పిచ్చిమొక్కలు, గడ్డి విపరీతంగా పెరిగి గడ్డి బీడులను తలపిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లుగా కాలువలకు పూడికతీత, గట్ల పటిష్టత, పిచ్చిమొక్కల తొలగింపు వంటి పనులు చేపట్టకపోవడంతో సాగునీటి ప్రవాహానికి తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని రైతులు తెలిపారు. కాలువలు సక్రమంగా లేకపోవడంతో పంటలకు అవసరమైన సమయంలో సాగునీరు అందక ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి నెలకొందన్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు స్పందించి పంట కాలువల్లో పేరుకుపోయిన పూడిక, గడ్డి, పిచ్చిమొక్కలను తొలగించి, కాలువలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీ భ్రమరాంబిక సమేత వన మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు



మొగల్తూరు, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త): పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామంలో వడయార్ పేట సమీపంలో స్వయంభుగా వెలసి ఉన్న శ్రీ భ్రమరాంబిక సమేత వన మల్లికార్జున స్వామి వారికి సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకం, అలంకరణ, అర్చనలు తదితర ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. స్వామివారి దర్శనం చేసుకున్న భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

## స్మశాన వాటిక ఆక్రమణ పై ఆందోళన



నరసాపురం రూరల్ ప్రభాకర్ సెప్టెంబర్ 7 మండలంలోని కొప్పరు గ్రామంలో స్మశాన వాటిక స్థలాన్ని కొంతమంది రైతులు ఆక్రమించి వారి స్వప్రయోజనాలకు వాడు కుంటున్నారని స్థానికులు మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో స్పందనలో వారి ఫిర్యాదు చేశారు. ఆర్డిఓ దాసిరాజుకు సమస్యలను వివరించారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ ఆదేశించారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

పెనుమంత్ర, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త): ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిర్ణయాలు తీసుకోవడం పట్ల రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడును ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ భూపతిరాజు రవీంద్రరాజు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎస్ ఉద్యోగుల సమస్యలు, రెవెన్యూ శాఖలో అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న వీఆర్ఏల సమస్యలు తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మిగిలిన ఉద్యోగుల సమస్యలను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు సునీల్, వీఆర్వోలు నాగరాజు, జార్జి, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వై.మోహన్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పులఖండం వాసు, పాలకొల్లు తాలూకా అధ్యక్షుడు వి.వి.బి.సునీల్, నర్సాపురం తాలూకా అసోసియేట్ ప్రెసిడెంట్ పులిపాక రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్ ను కొట్టిన పాత నేరస్థుడు అరెస్టు

తణుకు, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త )తణుకు వెంకటేశ్వర థియేటర్ పక్కన గల బ్లూ తరంగ్ రెస్టారెంట్ అండ్ బార్ నందు కుక్ గా పనిచేయుచున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన అశ్వత జెన అనే వ్యక్తిని తణుకు పట్టణ ఇరగవరం కాలనీకి చెందిన పాత నేరస్థుడు రౌడీషీట్ హోల్డర్ వల్లూరు పండు బాబు కొట్టినందుకు అరెస్టు చేసినట్లు టౌన్ ఎస్ఐ సి హెచ్ వి సత్యనారాయణ తెలిపారు.నిందితుడు రెస్టారెంట్ నందు వస్తువులు పాడుచేయటంతో పాటు జెన ను చంపుతానని బెదిరించినట్లుగా ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వల్లూరి పండు బాబు నేరప్రవృతి కారణంగా గత కొంతకాలం క్రితం అతడిని పీడీ యాక్ట్ పై జైలుకు పంపగా ఇటీవలే జైలు నుండి విడుదలయి నట్లు తెలిపారు. నెల రోజులు కూడా గడవక ముందే మరల నేరానికి పాల్పడటంతోఅతడిని ఇంటి వద్ద అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరపరచగా న్యాయ స్థానం 14 రోజులు జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు ఎస్ ఐ సత్యనారాయణ తెలిపారు.

# వార్డుల్లో ఎమ్మెల్యే నాయకర్ పర్యటన

### స్థానిక ఎన్నికల నగరాకు సంబంధించి జనంలోకి
### సమస్యలపై స్పాట్ డెసిషన్

నరసాపురం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త నరసాపురం పట్టణంలోని సోమవారం 1,2,3,4,5 వార్డుల్లో పర్యటించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం







శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ .ఈ సందర్భంగా స్థానిక ప్రజలను, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల నగారా మోగే సమయం ఆసన్నం కావడంతో నాయకర్ వార్డుల్లోకి వచ్చి చకచకా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ఇంతకుముందు కూడా ఆయన వార్డుల్లో పర్యటించేవారు. అయితే ఎన్నికలు దగ్గర పడడంతో సమస్యలను కూడా సత్వరమే పరిష్కరించేలా ఆయన నడుం బిగించారు. ప్రజల విజ్ఞప్తిని విని వెంటనే అధికారులకు ఫోన్ చేసి పని పూర్తి చేయమని చెబుతున్నారు. వీధి దీపాలు మురుగుకాలువలు రోడ్డు గుంతల సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. అదేవిధంగా నిధుల సమస్య కూడా తీవ్రంగా ఉంది. అందుకే నాయకర్ చిన్నా చిటుకు సమస్యలను చిటికలో పరిష్కరిస్తున్నారు. నాయకర్ వెంట దొండపాటి స్వాములు కోటిపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



## అనుమతి లేని వినాయక విగ్రహాల ఏర్పాటుపై చర్యలు : డిఎస్పి రఘువీర్ విష్ణు



భీమవరం టౌన్, సెప్టెంబర్ 7 : ప్రభాతవార్త ముందస్తు అనుమతులు లేకుండా వినాయక మండపాల ఏర్పాటుగాని, నిమజ్జనాలు కానీ నిర్వహిస్తే చర్యలు తప్పవని భీమవరం డిఎస్పి రఘువీర్ విష్ణు హెచ్చరించారు. సోమవారం నాడాయన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ మండపాల ఏర్పాటుకు మరియు నిమజ్జనానికి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లను ముందు గానే పొందాలన్నారు. ఊరేగింపు కూడా అను మతి పొందిన రూట్ లోనే జరగాలన్నారు రూట్ మార్చినా, సమయం దాటిపోయినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. కులమ తాలను రెచ్చగొట్టడం,ఆ విధంగా పాటలు, నినాదాలు, ప్రసంగాలకు అనుమతి లేద న్నారు. ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు మాత్రమే లౌడ్ స్పీకర్లకు 30 డిసిబుల్స్ సౌండ్ కు మాత్రమే అనుమతి ఉందన్నారు. మత పరమైన ప్రదేశాలు, ప్రార్ధన మందిరాలు గతంలో వివాదాలు జరిగిన ప్రాంతాల వద్ద ఊరేగింపు సమయంలో సంయమనం క్రమ శిక్షణ పాటించాలన్నారు. ఇతర మతాలను రెచ్చగొట్టడం ఫ్లెక్సీలు చించడం వంటి సంఘట నలు జరిగితే పోలీసులకు తెలియజేయాలి తప్ప గొడవలకు దిగరాదన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు రెచ్చగొట్టే పోస్టులు నమ్మకూడదు ఫార్వర్డ్ చేయకూడదు. మండపాల నిర్వహకులు బాధ్యతగల వాలం టీర్లను నియమించుకొని క్రమశిక్షణ పాటిస్తూ భద్రతకు సహకరించాలని డి.ఎస్.పి కోరారు. విద్యుత్, అగ్ని ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు ఉండాలి. అత్యవసర వాహనాలకు దారి ఉంచాలి. మండపాల వద్ద లేదా ఊరే గింపులో ప్రమాదకర బాణాసంచా విని యోగం, విన్యాసాలు నిషేధం. మండపాల వద్ద రాత్రిపూట కమిటీ సభ్యులు ఉండే ఏర్పాటు చేసుకోవాలి. నిమజ్జన ప్రదేశంలో బారికేడ్లు దాటి నీటిలోకి వెళ్లరాదు. పిల్లలు మహిళలు వృద్ధుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. మద్యం సేవించి వాహనం నడిపినా, ఇతరులను ఇబ్బంది పెట్టినా నిమజ్జనంలో పాల్గొన్నా కఠిన శిక్షలు తప్పవన్నారు. ఏది జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇతర మత విశ్వాసాలను గౌరవిస్తూ సంయమనం పాటిస్తూ, ఎటువంటి వివాదా లకు పోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవ హరించాలి. ప్రజలు, నిమజ్జన కమిటీలు పోలీ సులకు సహకరించాలని డీఎస్పీ రఘువీర్ విష్ణు కోరుతున్నారు. శాంతియుత వినాయక చవితి, సురక్షిత నిమజ్జనం అందరి బాధ్యత.

## 'బడి కోసం మన అందరం'కు ప్రతి ఒక్కరూ సహకరించాలి.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.




భీమవరం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు దాతల భాగస్వామ్యం ఎంతో కీలకం అని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. కలెక్టరేట్లోని పిజిఆర్ సమావేశం మందిరంలో సోమవారం సమగ్ర శిక్ష , పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో బడి కోసం మన అందరం, మన పిల్లల భవిష్యత్తు.. మన బాధ్యత గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని అందించేందుకు చేపట్టిన 'బడి కోసం మన అందరం' కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు పతి చిన్నారి విద్యాభివృద్ధి సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు భాగస్వాములు కావాలని ఆమె కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, పాఠశాల భవనాల అభివృద్ధి, ఫర్నిచర్, విద్యా సామగ్రి తదితర సదుపాయాలను మెరుగుపరచేందుకు దాతలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పాఠశాలలను మ కార్యక్రమానికి సంబంధించిన వివరాల కోసం టోల్‌ఫ్రీ నంబర్: 7075159996 ను సంప్రదించవచ్చు. సమగ్ర శిక్ష -- పాఠశాల విద్యాశాఖ, పశ్చిమగోదావరి జిల్లా ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధికి చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేయడానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసీ ఎం శ్యామసుందర్ పాల్గొన్నారు.

## రాజ్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో ఆదర్శం

### విద్యార్థులకు సైకిల్స్ అందించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త సేవే మార్గం అందులోనే సంతోషం ఉంటుందని, సుదూర ప్రాంతాల నుంచి నడుచుకుంటూ వచ్చి విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల కోసం రాజ్ ట్రస్ట్, పూర్వ విద్యార్థుల కలిసి ఉచితంగా సైకిళ్లను అందించడం గొప్ప విశేషమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరంలోని 20 మంది పేద విద్యార్థులకు రాజ్ ట్రస్ట్, పూర్వ విద్యార్థులు, స్నేహితుల సహకారంతో సోమవారం ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా ఉచితంగా సైకిళ్లను అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని, రాజ్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో ఆదర్శమన్నారు. అన్ని ధర్మాల్లోనూ మానవసేవే అత్యుత్తమ ధర్మమని, ప్రతిఫలం ఆశించకుండా చేసినప్పుడే అది నిజమైన సేవ అని, రాజ్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అద్వితీయమని అన్నారు. నడుచుకుంటూ వచ్చి విద్యనభ్యసిస్తున్న భీమవరం తోపాటు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల్లోని 250 మంది పేద విద్యార్థులకు ఉచితంగా సైకిల్స్ అందించడం అభినందనీయమని అన్నారు. రాజ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంటా రాజ్ కుమార్, ఇందిరా మాట్లాడుతూ గత నెల రోజుల నుంచి ఇప్పటికి వరకు 200 సైకిల్స్ ను అందించడం జరిగిందని, దీనిలో భాగంగా ఇప్పుడు మరొక 20 సైకిల్స్ ను పేద విద్యార్థులకు అందించామన్నారు. కార్యక్రమంలో వబిలిశెట్టి రామకృష్ణ, రాజ్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ పనులకు ఆటంకాలు రాకూడదు :కలెక్టర్ నాగరాణి



భీమవరం,సెప్టెంబర్ 7 ప్రభాతవార్త పశ్చిమగోదావరి జిల్లాలో తీర ప్రాంతంలో ప్రజలకు త్రాగునీరు అందించ దానికి 1400 కోట్ల రూపాయలతో జరుగుతున్న జల జీవన్ మిషన్ పనులకు ఆటంకా లు లేకుండా అనుమతులు మంజూరు చేయ దానికి సహకరించా లని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను కోరారు. సోమవారం స్థానిక వశిష్ట సమావేశ మందిరం లో పశ్చిమ గోదావరి జిల్లా తీర ప్రాంతం లో ప్రజలకు జల జీవన్ మిషన్ ద్వారా త్రాగునీటి ప్రాజెక్టు పనులకు అంతరాయం లేకుండా చేపట్ట దానికి అనుమతు లు మంజూరు చేయుటకు పంచాయితీరాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో కోస్తా తీర ప్రాంతాల ప్రజలకు త్రాగునీరు అందించ దానికి ప్రభుత్వం జల జీవన్ మిషన్ ప్రాజెక్టును మంజూ రు చేయడం జరిగిందని ఆమె చెప్పారు. జల జీవన మిషన్ ప్రాజెక్టు ద్వారా త్రాగునీరు అందించడానికి అవసరమైన రోడ్లు, కాలువలు, నిర్మాణా లు తొలగి శీచవలసి న చోట అవసర మైతే ముందస్తుగా అనుమతులు తీసుకొని పనులు చేపట్టాలని ప్రాజెక్టు అధికారులకు చెప్పారు. జల జీవన మిషన్ పనులు చేపట్ట దానికి అవసరమైన చోట ప్రతిపాదనల ను అన్ని శాఖల అధికారులకు ముందుగా తెలియ జేయాలని ప్రాజెక్ట్ అధికారులకు చెప్పారు. ప్రతినెల పనులు జరిగే వివరాలను ముందస్తుగా అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ ఏ. శ్రీనివాసులు, జిల్లా పంచాయతీ అధికారి కె.అను రాధ, ఇరిగేషన్ మున్సిపల్ మరియు మెగా ప్రాజెక్ట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా జి. సునీత బాధ్యతల స్వీకరణ



భీమవరం ప్రభాతవార్త పశ్చిమగోదావరి జిల్లా నూతన వ్యవసాయ శాఖ అధికారిగా జి. సునీత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు గుంటూరులోని వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ హోదాలో విధులు నిర్వహించిన ఆమెకు పదోన్నతిపై పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా నియామకం జరిగింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జి. సునీత జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ రంగంలో రాష్ట్రంలోనే కీలక స్థానాన్ని కలిగి ఉందన్నారు. జిల్లాలో రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగునీరు, సాంకేతిక సలహాలు సకాలంలో అందేలా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

## ఉపాధి పనుల వేగం పెంచండి : జిల్లా కలెక్టర్

భీమవరం టౌన్,సెప్టెంబర్ 7 : ప్రభాతవార్త ఉపాధి హామీ పథకం పనుల్లో తక్కువ ప్రగతి ఉన్న మండలాల్లో పనుల వేగాన్ని పెంచి, నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికా రులను ఆదేశించారు. సోమవారం పశుసం వర్ధక శాఖ, జిల్లా నీటి యాజమాన్యం సంస్థ, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత సిబ్బందితో జూమ్ సమావేశం నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ నరసా పురం, భీమవరం, మొగల్తూరు, ఉండి, ఆకివీడు మండలాల్లో ఉపాధి హామీ పనుల ప్రగతి చాలా తక్కువగా ఉందని, ఆయా మండలాల్లో పనుల ప్రగతిని వేగవంతం చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులను ఆదేశించారు. ఆయా మండలాల్లో కూలీల సంఖ్య కూడా తక్కువగా ఉందని, కూలీల సంఖ్యను పెంచేందుకు క్షేత్రస్థాయి సహాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో పశువుల షెడ్ల నిర్మాణానికి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, పశుసంవర్ధక శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని నిర్మాణాలకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పశువుల షెడ్ల నిర్మాణం ద్వారా పశుపోష కులకు ప్రయోజనం కల్పించడంతో పాటు ఉపాధి హామీ పనుల్లో కూడా ప్రగతి సాధిం చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జలధార--జలహారతి కార్యక్రమానికి సంబం ధించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిధిలోకి తీసుకున్న సాగునీటి చెరువుల పనులను ఇంజినీరింగ్ సహాయకులు క్షేత్రస్థా యిలో పరిశీలించి, పనుల వివరాలు, పురో గతికి సంబంధించిన ఫొటోలను తమ మొబైల్ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పనుల్లో కూడా ప్రగతిని మరింత పెంచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ కె.సి.హెచ్. అప్పారావు, అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, బీవీజీ రాంజీ, సిబ్బంది, పశుసం వర్ధక శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమం ఎన్టీఆర్ భరోసా

భీమవరం రూరల్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త): దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని భీమవరం నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు జవ్వాది గణేష్ అన్నారు. సోమవారం భీమవరం మండలం పాత పూసలమర్రు గ్రామంలో నిర్వహించిన 'ఇంటింటికీ తెలుగుదేశం' ప్రచార కార్యక్రమంలో భాగంగా నూతన పెన్షన్ల ఆన్‌లైన్ దరఖాస్తు విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జవ్వాది గణేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 62 లక్షల మంది లబ్ధిదారులకు నెలకు రూ. 2,600 కోట్ల మేర పెన్షన్లను అందిస్తున్నట్లు తెలిపారు. నూతన పెన్షన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి అక్టోబర్ 1 నుంచి పెన్షన్లు మంజూరు చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని వివరించారు. అనంతరం గ్రామంలోకి ఇంటింటికీ తిరిగి టీడీపీ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎల్.జి.పాడు సొసైటీ బ్యాంకు చైర్మన్ మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి మధు, జవ్వాది గణేష్, తిరుమాని వేణు, బూత్ కన్వీనర్లు, గ్రామ కమిటీ నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 216 జాతీయ రహదారిపై చేపల వ్యర్థాలతో దుర్వాసన

### చర్యలు తీసుకోవాలని ఆర్డీఓకు గ్రామస్తుల ఫిర్యాదు

మొగల్తూరు, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త): పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామ పరిధిలోని 216 జాతీయ రహదారిపై చేపల వ్యర్థాలను యథేచ్ఛగా పడవేస్తుండటంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై సోమవారం నరసాపురం ఆర్డీఓ కె. దాసిరాజుకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల వివరాల ప్రకారం.. ప్రతిరోజూ తెల్లవారుజామున సుమారు 4 గంటల నుంచి రొయ్యల తలకాయలు, సముద్ర చేపల వ్యర్థాలను భారీ వాహనాల్లో తీసుకువచ్చి, చేపల మేత కోసం తరలిస్తున్నారని తెలిపారు. అనంతరం కొంతమంది మోటార్‌సైకిళ్లపై కూడా వ్యర్థాలను తరలిస్తూ, రహదారిపై కిందపడిన వ్యర్థాలను అక్కడే వదిలి వెళ్లిపోతున్నారని పేర్కొన్నారు. దీంతో 216 జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులతో పాటు చుట్టుపక్కల నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వ్యర్థాల నుంచి వెలువడుతున్న దుర్వాసన కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారిపై చేపల వ్యర్థాలను పడవేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు, ఇప్పటికే పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడా లని గ్రామస్తులు ఆర్డీఓను కోరారు. సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

## కొత్త పింఛన్లకు అర్హులైన వారంతా దరఖాస్తు చేసుకోవాలి

### ఎమ్మెల్యే అంజిబాబు పిలుపు



భీమవరం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్లకు అర్హులైన వారంతా ఈనెల 16వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన వారికి కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు సహకరించాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పిలుపునిచ్చారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఇతర అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే వారి వద్ద ఇన్కమ్ సర్టిఫికెట్ కాస్ట్ సర్టిఫికెట్ లేకపోతే సంబంధిత అధికారులతో మాట్లాడి సచివాలయాల్లో కానీ ఈ సేవ కేంద్రాలలో కానీ మాట్లాడి వెంటనే వాళ్ళకి ఆ ధ్రువీకరణ పత్రాలు అందేలా ఏర్పాటు చేయాలని, పెన్షన్ కు ఇన్ టైంలో అప్లై చేసుకునే విధంగా కార్యకర్తలందరూ సహకరించాలన్నారు.